కథ

# పబ్లిషర్లున్నారు జాగ్రత్త!!!

విశాల వియోగి

ఏ.ఏ ఓ. జీవిత బీమా సంస్థ
పోస్ట్‌బాక్స్ నం.11, పార్క్‌రోడ్,
కర్నూలు - 518 002.

'చూడామణి నేలమీద నడవడం మానేసింది' అని ఈ మధ్య ఆమె స్నేహితురాళ్ళు అనుకోవడం విన్నాను.

కొందరు కుశాగ్ర బుద్ధులకు అనుమానం రావచ్చు.. ఆమెపట్ల భూమి వివక్షత చూపించి గురుత్వాకర్షణను రద్దుచేసిందానీ. అదేం కాదు.. భారమైన శరీరంతో ఆమె తేలిగ్గా చలాగ్గానడుస్తోందని తాత్పర్యం.



చూడామణి ప్రవర్తనలో మార్పు దుర్భిణీ లేకుండానే నాలాంటి మందమతులకు కూడా కన్పిస్తోంది అంతకుముందు ఆ నారీమణి ఎవరితో పడితే వారితో మాట్లాడుతూనో లేదా పోట్లాడుతూనో దర్శనమిచ్చేది. ఆ పూబోడి మాటలకు భయపడి అల్పాయుష్కులు, పిరికి వాళ్ళు దూరంగా పారిపోయే వాళ్ళు.

కాని ఇప్పుడు ఆ సుకుమారి ముక్తసరిగా భాషించడం కొద్ది మందిని బాధిస్తోంది.

'ఈ వింత ప్రవర్తనకు కారణమేమి చెప్మా' అని ముందు నేనూ ఆశ్చర్యపోయాను. తర్వాత తెలిసింది.

చూడామణి పెద్ద రచయిత్రి అయిపోయిందనీ రచయిత్రులు ఎక్కడో లేరయా- మీ మధ్యనే ఉన్నారయా?' అంటూ గంతులేసుకుంటూ తిరుగుతోంది.

ఏ ప్రకారంగా ఆమె రచయిత్రయి మా అందరి అసూయకు కారణం అయిందంటే..

ఒక ప్రఖ్యాత వారపత్రిక సింగిల్ పేజీ కథల కాలమ్‌లో ఓ కాలమ్ ఆమెకోసం.. కేటాయించారు.

పైగా ఈ పేజీలో కథ అచ్చయితే మీరు రచయిత్రి అయినట్టే అని ఎడిటర్ గారు అభయం కూడా ఇచ్చేశారు.

ఇంకేముంది రాత్రికి రాత్రి ఆమె రచయిత్రి అయికూర్చుంది. కొందరు గిట్టని వాళ్ళు 'ఇదేదో జగత్ప్రళయానికి నాంది లాగుంది' అనుకోవడం నాచెవిన పడకపోలేదు.

అప్పటి నుంచి చూడామణి మాటల్లో "వాడో వెధవ వీడో వెధవ, వాడికేం తెలుసు.. వీడికేం తెలుసు.. ఆఫ్టరాల్ వాడు రాసిన కథ ఏం బావుంది. ఊరికే పేరయితే వచ్చింది కాని ఆమెకింత వరకు కథలు రాయడంరాదు! కథరాయబోతే నవలవుతుంది.. కవిత

## ప్రేమకు గుడ్‌బై



శ్రీ హీరో అక్షయ్‌కుమార్ - మోడల్ పూజ

చిత్రాల ప్రేమాయణం చాలా కాలంగా అందరి చెవుల్లోనూ మారుమోగుతోంది. ఆ మధ్య అక్షయ్ చెల్లెలి పెళ్ళిలో పూజ 'హడావిడి' కూడా అందర్నీ ఆకట్టుకుంది.

అలాంటిది తాము ఇకమీదట ప్రేమికులం కాదని ప్రకటించారు- విడిపోతున్నట్లు చెప్పేశారు.

'కారణాలు ఏవయినప్పటికీ మేము విడిపోతున్నాము అని విషాదకరవదనంతో అంటున్నాడు అక్షయ్!

మరో ప్రేమజంట ఇలా దూరమవడం బాధాకరమే!

-మౌర్య.

రాయబోతే కథవుతుంది.. వ్యాసం రాయబోతే నాటకం అవుతుంది.." అంటూ మహా మహా ప్రఖ్యాత రచయిత్రుల్నీ.. రచయితల్నీ విమర్శిస్తూ మాట్లాడ్డం మొదలెట్టింది!

రోజులెప్పుడూ ఒకే లా ఉండవు.

మా అందరికళ్ళు పచ్చబడ్డ వారానికిచూడామణికి ఓ ఉత్తరం వచ్చింది, అదీ కథపడ్డ వారానికి. ఆమె ఆ ఉత్తరాన్ని మెళ్ళోవేసుకు ఊరేగింది.

నాఖర్మ కొద్దీ ఎప్పుడో కాయితాలు ఖరాబుచేసి.. ఒక్క రచనైనా వెలుగు చూడని గొప్ప దురదృష్ట రచయితనని ఆమె పరిచయం ఏర్పడిన తొలినాళ్ళల్లో చెప్తున్నా! మానవుడన్న తర్వాత ఆ మాత్రం పొరపాట్లు చేస్తూనే ఉంటాడుకదా!

అదే నా గ్రహపాటై చూడామణి ఆమెకొచ్చిన ఉత్తరాన్ని నాకు చూపించింది. దాని సారాంశం మర్చిపోదామన్నా మరువనివ్వకుండా ఉంది.

"చూడామణి గారి!

సాహితీ అభినందనలు. ఇంతచిన్న వయసులోనే ఇంత గొప్ప కథ రాసినందుకు మా సంస్థ తరపున అభినందిస్తున్నాం.

మీ 'వాజమ్మ' కథ మాకు బాగా నచ్చింది. ముమ్ముందు ఇలాగే బ్రహ్మాండమైన కథలు రాసి ఆ సాహితీ సరస్వతి మెళ్ళో అలంకరిస్తారని ఆశిస్తున్నాం!

ఇంకో శుభవార్త ఏమంటే.. మా సంస్థ తరపున మీ కథను 'అప్పల రాజు యాభయ్యవ స్మారకోత్సవం' సందర్భంగా ఆవిష్కరించే 'కథా సంకలనం'లో చేర్చడానికి ఎంపిక చేశాం.

ఇకపోతే మా సంస్థ లాభాపేక్ష లేనిది.. అందుకే సంస్థ కార్యక్రమాలకోసం.. ప్రచురణా వ్యయభారాన్ని భరించడం కోసం.. మీ నుండి భారీగా డొనేషన్లు కోరుతోంది.

కనీసం ఐదువందలు తక్కువ కాకుండా పంపగోరతాం.

భవదీయుడు గోవిందరావు.

అది చదివిన తర్వాత నాకు నిజంగా భయమేసింది. మా కాలేజీలో చదువుతున్నది గదాని మా చూడామణిని మేంచులకన చేస్తున్నామని అనుమానం వచ్చింది.

ఎందుకైనా మంచిదని అభినందించాను.

"మీరే మంటారు.. డొనేషన్ పంపిస్తారా?" అడిగాను.

"వైనాట్! మనలాంటి వాళ్ళు ముందుకు రాకపోతే ఈ కళా సంస్థలు.. సాహితీ సంస్థలు ఎలా బ్రతుకుతాయండి. పూర్వం రాజులు.. జమీందారులు ఉండే వాళ్ళు.. పోషించేవాళ్ళు.. ఇప్పుడు మనమే ఆపనికి పూనుకోవాలండి" పూనకం వచ్చినట్లు ఊగిపోతూ చెప్పింది.

నేను గొర్రెలా తలూపి తప్పుకున్నాను.

మళ్ళీ ఆమె కథలు ఎక్కడ పడతాయోనని మేమంతా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బ్రతుకుతున్న తరుణంలో అప్పలరాజు స్మారక సమితి నుండి యాభయ్యవ వార్షికోత్సవానికి ఆమెకు పిలుపు వచ్చింది.

ఇంక ఆ హడావిడి సంగతి చెప్పక్కర్లేదు!ఆ ఊరికి ఎలా వెళ్ళాలని కన్పించిన ప్రతి వాళ్ళనీ, వాయించి పారేసింది. కొంపదీసి కథల గురించి తన్నేమైనా మాట్లాడమంటారేమోనని తెగ అనుమాన పడింది.

ఎందుకైనా మంచిదని తెలుగు లెక్చరర్ల దగ్గర కెళ్ళీ అస్సలు కథంటే ఏమిటీ - దానికి తలా, తోక ఉన్నాయా - ఉంటే అవి ఎలా ఉంటాయీ.. ఆ కథలో ఏదైనా రసం పొర్లుతుందా.. అలా పొర్లేది ఏ రసం? ఎలా వండాలి.. [illegible]తర మూల సామాగ్రి గురించి తెలుసుకోంది.

మా అందరికీ ఒకటే ఆశ్చర్యం! ఏనాడూ క్లాసు పుస్తకాల కోసం ఈ మాత్రం సిన్సియర్‌గా తయారు కానిది.. దీని కోసం ఇంత మందిని చావగొట్టే ఓపిక ఎలా వచ్చిందనీ!

ఎంతైనా కారణ జన్ములు- ఆమె ఆ ప్రొద్దున మరునాడు జరుగవలసిన ఆ బ్రహ్మాండ ఆవిష్కరణకు హాజరు కావడానికి తయారై సూట్ కేస్‌ను వీధిలో పెట్టిన తరుణంలో.. ఓ టెలిగ్రాం వచ్చింది.

'గ్రాండ్ మదర్ సీరియస్ - స్టార్ట్ ఇమ్మీడియట్లీ..'

చూడామణిని చూడాలి.. బామ్మకు బాగోలేదాని కంటే సాహితీ సభను మిస్సవుతున్నానని ఏడ్చేసింది. నా పూర్వ జన్మసుకృతం కొద్దీ అప్పుడు నేను కన్పించాను. కాకున్నది కాకమానదని కారణ మడిగాను.. కుమార్‌గారూ! మా బామ్మను చూశారా. నాకెంత అన్యాయం చేసిందో.. ఇప్పుడే సీరియస్ కావాలా.. యాభై ఏళ్ళుగా బ్రతుకుతున్నది.. ఇంకెప్పుడూ సమయం దొరకనట్లు ఇప్పుడే మంచం పట్టాలి టండి.. చూడండి.. నేను రెడీ.. అవతల నాకోసం వాళ్ళు వేయి కళ్ళతో ఎదురుచూస్తుంటారు.. స్టేషన్‌కు టాక్సీ కూడా తెచ్చి ఉంటారు.. నాకు కాళ్ళు

## సిగరెట్లు మానేసిన అనిల్


అనిల్‌కపూర్ 1995 ప్రారంభం కాగానే మానేసిన అలవాటేమిటో తెలుసా?

సిగరెట్లు తాగడం!

అనిల్ భార్య, పిల్లలకి ఈ సిగరెట్ వాసన అసలుపడదట. అందుకే రోజుకి కాల్చే ఆ నాలుగయిదు సిగరెట్లను కూడా మానేశానంటున్నారు అనిల్‌కపూర్.

మంచిదే. కానీ ఈ నిర్ణయం శాశ్వతమేనా లేక ఏ 'శుభ' ముహూర్తంలోనో. తిరిగి సిగరెట్లు మొదలెట్టడు కదా అనే సందేహం సునీతకే కాదు, అందరికీ కలుగుత ంది!

-మౌర్య.



చేతులు అర్థంలేదు.. ఏం చేయాలండి?" కుండల కొద్దీ కారుతున్న విషాద భాష్పాలని తుడుచుకుంది తువ్వాలుతో.

'చూడామణి గారూ, చూడండి.. మీకు బామ్మ ముఖ్యం. మీరు లేకుండా బామ్మ బాల్చీ తన్నితే లోకం మిమ్మల్ని ఆడిపోసుకుంటుంది! కథా సంకలనం అంటారా.. ఆవిష్కరింపబడిన తర్వాత మీకు రాకపోదు" అని హితోపదేశం చేశాను.. ఓ పదినిముషాలు..

"నాకైతే మనసురావడం లేదండి.. గోవిందరావు ఎంత ఇదవుతాడో అక్కడ!" అని కంటికి మింటికి వగచింది.

"నేను వేరే పని మీద ఆ ఊరుదాటిపోతున్నాను. మీకోసం.. నా ప్రయాణం బ్రేక్ చేసుకుని.. ఆ సభకు హాజరయి ఆ విశేషాలు మీకు చెబుతాను" అని ఒట్టుపెట్టాను.

అప్పటికి ఆమె మనసు కుదుటపడింది. ఎన్నో జాగ్రత్తలు చెప్పి పంపింది.

ఆ మర్నాడు ఆ ఊరిలోదిగి ఆ సంస్థ గురించి ఎంత వాకబు చేసినా ఎవరూ చెప్పలేకపోయారు.

నాకు తెలుగు వారి నీరవ నిస్తేజం పట్ల జాలి కలిగింది. వాళ్ళ ఊరులో అంతగొప్ప సంస్థ పెట్టుకుని.. వారేమీ తెలుసుకోకపోవడం కేవలం తెలుగువారి సహజగుణం అనిపించింది.

ఆ సాయంత్రం వేదిక చేరుకోగలిగాను. ఎక్కడా కోలాహలం వగైరా కనబడలేదు.

లోపలికిపోయి చూద్దును కదా.. ఓ పెద్ద హాల్లో నాతో కలిపి ఏడుగురున్నారు.

వేదిక మీద ఓ పెద్ద బ్యానర్.. 'అప్ప్రలాజు యాభయ్యవ స్మారకోత్సవం..' అని వేదిక మీది టేబుల్ మీద ఓ పార్శిల్.

ఎట్లాగయితేనేం సభ ప్రారంభమైంది. ఓ అమావాస్య చంద్రుడు లేచి పుస్తకాల్ని ఆవిష్కరించాడు.

గోవిందరావు, అప్ప్రలాజు తన తండ్రి అనీ ఆయన అత్యద్భుత స్టేజి నటుడనీ ఓ గంట వాయించి పారేశాడు.

నాటక రంగస్థల చరిత్రను చదువుకున్న నాకు అటువంటి పేరున్నవాడు ఏనాటకం లోనూ వేసినట్లు గుర్తుకు రాలేదు.

ఆరుగురు మాట్లాడిన తర్వాత సభ ముగిసింది. ఓ ఇరవైరూపాయలిచ్చి ఆ కథా సంకలనం కొన్నాను. ఊరికే ఇమ్మంటే.. ఇవ్వకపోతేనూ బాగుండదనీ.

దానిలో ఓ ఇన్నూర్ కథలున్నాయి. పేజీ కొకటే. అన్నీ 'ఆంధ్ర భూమి'లో సింగిల్ పేజీ కథలో పడ్డవే! మొత్తం రెండొందల కథలు, రెండొందల న్యూస్ పేపరు కాగితంలో ప్రింట్ అయ్యాయి. అన్నీ అచ్చు తప్పులు. ఏ మాత్రం ఆకర్షణ లేని అట్టలు.. వెరసి చిత్తు కాగితాల పుస్తకం లాగుంది.

చూడామణి తిక్క కుదిరిందని నాకు సంతోష మేసింది. నేను నా టూరు ముగించుకుని వచ్చేసరికి చూడామ[illegible] ఐదొందలు తగలేసి... అ వీపీపీ ని విడిపించుకుంది. ఓ పాతిక పుస్తకాలు కొనుక్కుంది గోవిందరావు చేతి చలువ వల్ల.

గిట్టని వాళ్ళు చెప్పారు. ఆ కథా సంకలనాన్ని చూసి చూడామణి వలవలా ఏడ్చిందిట! వాళ్ళ బామ్మపోయిందానికి కూడా అంత ఏడవలేదుట!

అదేమోగాని చూడామణి ఇప్పుడు నేల మీద నడుస్తోంది.★

